








సోమవారం 29 జూన్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేద లక్షాది అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశు విభాగంలో వారు పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జన్మించిన శిశువులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత నిర్మాణం చేయడంలో ప్రజలు సహకరించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వార్డులో , ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాబట్టి ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ కోటి రత్నం, జిల్లా గణాంక అధికారి బాసిత్, డాక్టర్ వాసవి,మేనేజర్



నవకాంత్, లతీఫ్, ఉపేందర్ , సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన బాల్యం-పోలియో చుక్కలతోనే సాధ్యం



భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పోలియో చుక్కలు ఎంతో కీలకమని 18వ వార్డు కౌన్సిలర్, డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులతో పాటు సమాజానిదీ సమాన బాధ్యత అని అన్నారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బి స్వరాజ్యం, సిబ్బంది యమునా సుమలత అనూష తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలి



భానుపురి/ సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలోని మణి దంత వైద్యశాల విద్యానగర్ నుండి కూరగాయల మార్కెట్ మీదుగా పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు చెట్లను నరికియకుండా, చెట్లను సంరక్షించుకోవాలని అన్నారు. పర్యావరణానికి హాని చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం మానివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, దారం శ్రీనివాస్, నెల్లుట్ల వెంకట్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, రావిర్యాల సురేందర్, సోమా హేమమాలిని, తోట అలేఖ్య, గూడూరు నాగేశ్వరరావు, గుండా కిరణ్, గుండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగుల రాణి ఉమకు ఆర్థిక సాయం

భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంలో అక్షర ఫౌండేషన్ ముందు ఉంటుందని ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు ప్రశంసించారు. సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన మరిపల్లి ఉమ పరుగు పందెంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం, అంతర్జాతీయ స్థాయిలో 15 వ ర్యాంకు సాధించిన సందర్భంగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకినేని కృష్ణారావు గారి సహకారంతో ఆదివారం సంస్థ కార్యాలయంలో 20,000/- చెక్కు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమను ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మాతృభూమికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ కు చెందిన, మట్టిలో మాణిక్యమైన ఉమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరావును అభినందించారు. త్వరలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు వైకుంఠ ధామ వాహనాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అక్షర అధ్యక్షులు ఉప్పు నాగయ్య, రిటైర్డ్ పీడీ హనుమంతరావు, సొల్లేటి



ఉపేంద్రాచారి, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, పాల్వాయి వెంకన్న, జటంగి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో ఉప్పల్ భగాయత్ ఉద్యమకారుల భూ పోరాటం పోస్టర్ ఆవిష్కరణ

భానుపురి /సూర్యాపేట



పట్టణంలోని గాంధీ పార్కులో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జిలు బండారు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల భూ పోరాట పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం, నెలకి 25 వేల రూపాయల పెన్షన్, గుర్తింపు కార్డు, అనేక సంక్షేమ పథకాలు పెట్టి విప్లమైన ప్రభుత్వాలు ఉద్యమకారుల హామీల వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు జులై 02 తారీకు జరగబోయే ఉద్యమకారుల భూ పోరాటంలో ఉద్యమకారులు అందరు పాల్గొనాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు పిలుపునిచ్చారు అని తెలియజేశారు ప్రతి ఒక్క ఉద్యమకారుడు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి సూరారపు కృష్ణవేణి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి నీలా ఉమారాణి, నాయకులు ఉప్పాల చారి, శ్యామ్ నాయక్, నాగమణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ కో సిమెంట్ తాపి మేస్త్రిల ఆత్మీయ సమావేశం

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలో రామ్ కో సిమెంట్ ను ఆదరిస్తున్న వినియోగదారులకు, తాపీ మేస్త్రి లకు, డీలర్లకు ప్రతి ఒక్కరికి రాంకో సిమెంట్ సిమెంట్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ శరవణన్ ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో అంతటి విజయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రామ్ కో సిమెంట్ ఆత్మీయ సమావేశంలో పెద్ద సంఖ్యలో సూర్యాపేట తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు తాపీ మేస్త్రీ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ తాపి మేస్త్రి సంఘం అధ్యక్షులు రెబల్ శ్రీను మాట్లాడుతూ రామ్ కో సిమెంట్ యాజమాన్యం తాపీ మేస్త్రీలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సూర్యాపేటలో తల్లాడ గోపయ్య మొట్టమొదట డీలర్ గా పనిచేసి రామ్ కో సిమెంట్ విక్రయాలు చేశారని గుర్తు చేసుకొని ఘనంగా నివాళులు అర్పించారు. తాపి



మేస్త్రి లకు కంపెనీ వారు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా రామ్ కో సిమెంట్ యొక్క వివిధ ఉత్పత్తులని ప్రదర్శించారు. రాంకో సిమెంట్ ప్రస్తుతం వెంకటస్వామి రాజా , అభినవ్ రాజాలు నడిపిస్తున్నారని కొత్తగా హార్డ్ వర్క్ పేరుతో 14 ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీలర్లు తల్లాడ వెంకటేశ్వర్లు, మొరిశెట్టి సంతోష్ కుమార్ , వీర్లపాటి శ్రీనివాసు, కడారి వెంకన్న, సేల్స్ టీం శివప్రసాద్, రాజశేఖర్, సునీల్, సురేష్, బాలకృష్ణ, శర్వానంద్, శివ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ తాపి మేస్త్రిల సంఘం నాయకులు అంజయ్య, నాగన్న, కోట శ్రవణ్, పగిళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం తమ వివరాలను సక్రమంగా నమోదు చేయాలి

**-24వ, వార్డు లో ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ**

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిక లక్ష్యాధి ఆదేశానుసారం 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నమయ్య రాముయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వేలో భాగంగా బీఎల్‌వోలు,బీఎల్‌ఏలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఫారాలను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేలా సహకరించాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములై ఎన్నికల సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోబి ఎల్ ఓ అనిత, బి ఎల్ ఏ నల్లమాద సైదులు యాదవ్,రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్, ఉపేందర్, వేణుధర్ రెడ్డి, నాగమ్మ, కలమ్మ మమత తదితరులు పాల్గొన్నారు.



## సాయి బాబా దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట శ్రీ సాయి సేవాసమితి నూతన కమిటీ ను ఆదివారం ఎన్నుకున్నారు. గతం లో అధ్యక్షులుగా ఉన్న కర్నాటి రవి ను మళ్లీ అధ్యక్షులు గా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గతంలో ఉన్న మన్నెం సదాశివరెడ్డి స్థానంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, శ్రీ వాసవి సేవాసమితి ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్ ను ఎన్నుకున్నారు.కోశాదికారిగా గతంలో ఉన్న పోతుగంటి మల్లికార్జున్ ను మళ్ళీ ఎన్నుకున్నారు ముఖ్యమైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులు ఆర్య వైశ్యులు సొంతం చేసుకోవడం పట్ల శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపింది.

## ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా రాతి దర్వాజ ప్రతిష్ఠ



భానుపురి /సూర్యాపేట టౌన్

హనుమాన్ నగర్ ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం రాతి దర్వాజను ఘనంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది, ఆరో వార్డు కౌన్సిలర్ చిలుముల శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాతి దర్వాజా దాత పర్వత వెంకటేశ్వర్లు నాయకులు మంగళపల్లి వీరారెడ్డి ఏలేటి ప్రవీణ్ రెడ్డి బంగారు శ్రీధర్ గుంటోజు శంకర్,సతీష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం.. చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుదాం

**-వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ--మల్లేష్**

భానుపురి /సూర్యాపేట టౌన్

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ--మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మన్నెం అరుణ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. “రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ ప్రతి చిన్నారి ఆరోగ్యానికి రక్షణ కవచం” అని పేర్కొన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని, ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సమీప పోలియో కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మమ్మ, నాగమణి, సంధ్యారాణి, రేణుక, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి

**-పల్స్ పోలియో కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ**

భానుపురి/ సూర్యాపేట టౌన్



దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. ఆదివారం 25వ వార్డు లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధి బారిన పడకుండా చిన్నారులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఐదేళ్లలోపు ప్రతి చిన్నారిని సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలుపూరి గాసు రక్షితమైనవని, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఇవి ఎంతో అవసరమని చెప్పారు.ప్రజల సహకారంతోనే పోలియో నిర్మూలన సాధ్యమైందని, ఆ విజయాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగమణి, మూర శబరి, గోంద్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా సమితి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా కోటా వెంకటేశ్వర్లు నియామకం

భానుపురి/వనపర్తి



శ్రీ వాసవి సేవా సమితి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా రేపల్లె పట్టణానికి చెందిన బిజెపి అధ్యక్షుడు కోటా వెంకటేశ్వర్లును నియమించడం జరిగినది అని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు.వీరు కరోనా టైంలో లక్షల రూపాయల సేవా కార్యక్రమం నిర్వహించారు అని తెలిపారు. అందుకే మళ్లీ తిరిగి వారికే అధ్యక్ష పదవి ఇచ్చినట్లు తెలిపారు.

## ప్రతి చిన్నారికి రెండు చుక్కలు- పోలియోకు శాశ్వత పరిష్కారం




భానుపురి /సూర్యాపేట టౌన్

దేశాన్ని పోలియో రహితంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిక లక్ష్యాది ఆదేశాల మేరకు 9వ వార్డులో ఆదివారం వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ, వెంకన్న ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, “ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధికి శాశ్వత పరిష్కారం లభిస్తుంది” అని పేర్కొన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగానిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనదని, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.పోలియో నివారణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి కుటుంబం బాధ్యతగా భావించి పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.

## యాదవులు శాసించే స్థాయికి ఎదగాలి


భానుపురి /సూర్యాపేట రూరల్



యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని సమాజంలో శాసించే స్థాయికి ఎదగాలని తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా శ్రీ లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణంలో యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో యాదవ మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, తండు శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట శ్రీనివాస్ యాదవ్, మేకల వీరన్న యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవులు రాజకీయ, ఆర్థిక రంగాల్లో పరస్పరం సహకరించుకుని ముందుకు సాగాలని, ఐక్యతతో పనిచేస్తే సమాజంలో మరింత ఉన్నత స్థానాన్ని సాధించగలరని పేర్కొన్నారు. యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ప్రజాప్రతినిధులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్ యాదవ్, లింగయ్య యాదవ్, మల్లేష్ యాదవ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యాదవ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవాసమితి వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం





భానుపురి/హైదరాబాద్

త్వరలో నిర్వహించ బోయే శ్రీ వాసవి సేవాసమితి 10 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కొరుకుతూ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆదివారం హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం పూరి సురేష్ శెట్టి మాటాడుతూ శ్రీ వాసవి సేవా సమితి 10వ వార్షికోత్సవము త్వరలోనే హైదరాబాదులో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాల్గొనాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.